ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

గురువారం 5-06-2025 పేజీలు : 7

వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా

# వేద పాఠశాల

రూ. 1.3 కోట్ల వ్యయంతో వేద పాఠశాల నిర్మాణం



హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 04, ప్రజాజ్యోతి

వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా వేద పాఠశాలను రూ. 1.3 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.బుధవారం భద్రకాళి దేవస్థానం సమీపంలో రూ. 1.3 కోట్ల వ్యయంతో శ్రీ భద్రకాళి సమావేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ల తో కలిసి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేసి నిర్మాణ  పనులను ప్రారంభిచారు.

6



# సరిహద్దు మాటున ఇసుక దందా

నవాబ్‌పేట, జూన్ 4 : ఏంది సారు ఇట్లావచ్చినవ్.. ఇది నీ బార్డర్ కాదు.. మీకు సంబంధమే లేదు. ఇది జడ్చర్ల పరిధికి వస్తోంది.. వెళ్లండి ఏమైనా ఉంటే మీ మండలంలో చూసుకో.. జడ్చర్ల పోలీసులు వచ్చినప్పుడు సార్ మీరు మమల్ని బెదిరిస్తే బెదరం నీ ఇష్టముంటే కేసు చేసుకో.. మాది నవాబ్‌పేట మండలం పరిధికి వస్తుంది. ఇది పోలీస్ అధికారులకు ఎదురయ్యే సమస్య. జడ్చర్ల, నవాబ్‌పేట మండలాల సరిహద్దు మాటున ఉన్న ఉదండాపూర్ రిజర్వాయర్ ఇసుక అక్రమ రవాణకు అడ్డాగా మారింది. దీంతో ఇసుక వ్యాపారులు రాత్రీ పగలు తేడా లేకుండా ఇసుక తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. జడ్చర్ల మండలంలోని ఉదండాపూర్, ఒల్లూర్, ఖానాపూర్, నవాబ్‌పేట మండలంలోని కారుకొండ, సిద్దోటం, తీగలపల్లి గ్రామాల మధ్య ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ రిజర్వాయర్‌లో వివిధ గ్రామాలకు చెందిన ఇసుక వ్యాపారులు రిజర్వాయర్ గుంతల్లో నీరు ఉండటంతో టిప్పర్ల ద్వారా మట్టి తీసుకొచ్చి ఇక్కడ కృత్రిమ ఇసుక తయారు చేసి జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో జడ్చర్ల పోలీసులు వస్తే ఇది మీ పరిధి కాదు నవాబ్‌పేటకు వస్తోందని చెప్పి వారిని తిప్పి పంపుతున్నారని, నవాబ్‌పేట పోలీసులు వస్తే జడ్చర్ల పోలీసుల పరిధి అంటూ దాట వేస్తున్నట్టు సమాచారం.

## విధేయులకే పార్టీ టికెట్
## పాత కొత్త కలుపుకొని పోవాలి

- స్టేషన్ గన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



లింగాల గణపురం, జూన్, 4 (ప్రజాజ్యోతి): మండలంలోని నెల్లుట్ల గ్రామ కేబిఆర్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ  ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అతి తక్కువ సమయంలోనే ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది జులై, ఆగస్టులో ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ప్రజలతో మమేకమై ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి ఆటపోట్లు లేకుండా కొత్త పాత తేడా లేకుండా కార్యకర్తలందరూ సమన్వయంతో కలుపుకొని పార్టీ అభివృద్ధికి తోడ్పడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడే అభ్యర్థుల తరఫున అహర్నిశలు కృషిచేసి సహాయ సహకారాలు అందజేస్తూ పార్టీకి విధేయత చూపాలని...

3 లో..

భూ సమస్యలు పరిష్కరించేందుకే

## భూ భారతి చట్టం

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా



## ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ





భీమదేవరపల్లి జూన్04(ప్రజాజ్యోతి): భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఎంతోమందికి ఇళ్ల కలను నెరవేర్చే దిశగా ముందడుగు పడిందని అన్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ప్రజల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమం.ప్రతి అర్హుడికి గృహసౌకర్యం అందించాలన్నదే మా ప్రభుత్వలక్ష్యం అని చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ,తాహసిల్దార్ రాజేష్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనం కోసం జనతా ట్రస్ట్



నర్సంపేట, ప్రజాజ్యోతి:ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సారె సరిత – సాంబయ్య గుడిసె ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అవ్వడంతో ఆ ఇంటినీ మళ్ళీ నిర్మించుటకు వారి దగ్గర ఆర్థిక స్థోమతలేక దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం ఆ గ్రామ యువకులు డా.ఎం గోగుల రాణాప్రతాప్ రెడ్డి కి తెలియజేయగా వెంటనే స్పందించి వారు మరియు వారి జనత ట్రస్ట్ బృందం1,డా.,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.,2,దొడ్డ రవీందర్,3,లోకసాని రజనీకాంత్,4,ఇరుకులమాధవ్,5,వజనపల్లివిజయ్,6,కొంకిసాయశ్వంత్, 7,మాలే రాజేష్,8,కొంకిసా రాజేష్,9,శ్రీరామ్ కిరణ్,10,బాదం రంజిత్,11,దేశ గాని సతీష్,12,నక్కి రెడ్డి మహేందర్, జనతా ట్రస్ట్ మిత్ర బృందం తో కలిసి ఆ ఇంటి నిర్మాణానికి సరిపడు రేకులు,పర్దాలు మరియు 5000/-రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలోరాధారపు అశోక్,గోలి అరవింద్,గూడూరు సందీప్,ఈసంలక్ష్మీనారాయణ, అచ్చ దయాకర్,కొంకిస విఘ్నేష్,జూలూరి మనీష్,బానోత్ రమేష్,సామల ప్రవీణ్,అన్వేష్,కలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ మధుసూదన్



**టేకుమట్ల జూన్ 04 ప్రజాజ్యోతి న్యూస్:**

టేకుమట్లమండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమవుతుంది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలుచేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య ఉపకేంద్రాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నటేకుమట్ల,వెలిశాల,గరిమిళ్ళపెల్లి, ఉపకేంద్రా లలో వసతుల సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక,హెల్త్ సూపర్వైజర్ విజయ, ఫార్మసిస్ట్ విద్యాసాగర్,స్టాఫ్ నర్స్ చిత్ర,ఎల్డి కంప్యూటర్ రమేష్,ఏఎన్ఎం సంగీత,మంజుల,పాల్గొన్నారు..

## రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 4:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా ఈనెల 20 వరకు ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని చల్లగరిగ గ్రామంలో బుధవారం తహసిల్దార్ ఎండి నయీమ్ బాబా అధ్యక్షతన ఏర్పాటుచేసిన రైతు వేదిక సదస్సుకు ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి సాగు చేసుకునే ప్రతి రైతుకు శాశ్వత హక్కులు కల్పించి పట్టాలి ఇస్తామని అన్నారు. రైతులు ఎలాంటి దళారులను ఆశ్రయించి మోసపోవద్దని పారదర్శకంగా భూములకు పట్టాలిచ్చే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు గతంలో ధరణి లో ఉన్న లోపాలను భూభారతి చట్టం ద్వారా మార్పులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు. మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే తరలి స్థానంలో భూభారతి పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు వివరించారు. ఈనెల 20 తేది వరకు వివేకవర్గంలోని అన్ని గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామని ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తరాషాఢ నక్షత్రంలో దివ్య పడిపూజ

### దాతలు తక్కలపల్లి ప్రభాకర్ రావు బాదం అనిల్

**నర్సంపేట, ప్రజాజ్యోతి:**



స్థానిక నర్సంపేట పట్టణం యందు బుధవారం రోజున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఉత్తరాషాఢ నక్షత్రంలో అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు నిర్వహించగా ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆధ్వర్యంలో దాతలుగా తక్కలపల్లి ప్రభాకర్ రావు లక్ష్మి, బాదం అనిల్ కుమార్ ఇందు దంపతులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాల్గొనగా స్వామివారికి అభిషేకాలు చేస్తూ మహాఅన్నాదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆరవ(06) ఉత్తరాషాఢ నక్షత్రం సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా అభిషేకాలు దివ్య పడిపూజ నిర్వహించగా భక్తులు స్వచ్ఛంద దాతలుగా పాల్గొనడం అయ్యప్ప దివ్యదర్శనం గా భావిస్తూ దాతలు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో స్వామివారి పూజలో పాల్గొని 18 కలశాలపై పసుపు కుంకుమ పుష్పాల టెంకాయల మంగళ జ్యోతులతో పూజలు నిర్వహించగా స్వామివారి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పదినెట్టాంబడి పై ఆశన్నం చేయగా అర్చకులు దేవిష్ మిశ్రా బృందం పూజలు నిర్వహిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించగ భక్తులకు మహా అన్నదానం నిర్వహించగా జూలై మాసంలో తేదీ 02 బుధవారం మరియు 29 మంగళవారం రోజులలో ఉత్తరాషాఢ అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు జరుపబడును తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా అధ్యక్షులు సైఫాసురేష్ కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి ఆలయ స్థలదాతలు విశిష్ట దాతలు నిత్య అన్నదాతలు శ్రీరాం ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం వంగేటి గోవర్ధన్ భూపతి లక్ష్మీనారాయణ బండారుపల్లి చెంచారావు ఇరుకుల్లా శ్రీనివాస్ మాధవ్ శంకర్ దొడ్డ వేణు మల్యాల రాజు రాజశేఖర్ మల్యాల ప్రవీణ్ శివమణి ధీరజ్ శ్రీవల్లి ఆగయ్య రంజిత్ శ్రావణి శ్రీకర్ కార్తికేయ బ్రాహ్మణి పుల్లూరి సదానందం పద్మ, సతీష్ రావు పూర్ణిమ అశ్విత అక్షిత రుక్మిణి హిమబిందు మాధవరావు రశ్మిత వెంకటేశ్వర్లు మానస శ్రీకృతి శీనిక ఆలయ గుమస్తా దేశి రాము గురుస్వాములు అర్చకులు గందె రమేష్ మల్రె యాదగిరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ



మరిపెడ, జూన్ 04(ప్రజాజ్యోతి) మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సీతారాంపురం కాలనీలో మూడో వార్డు, నాలుగో వార్డు లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన పట్టాలను లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఎంతోమందికి ఇళ్ల కలను నెరవేర్చే దిశగా ముందడుగు పడిందని అన్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి తాజుద్దీన్ అర్హులైన లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు.మూడో వార్డు,నాలుగో వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ…"ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమం.ప్రతి అర్హుడికి గృహసౌకర్యం అందించాలన్నదే మా ప్రభుత్వలక్ష్యం" అని తెలిపారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి మరిన్ని అభివృద్ధి కార్యక్రమా లను ముందు కు తీసుకువచ్చేందుకు కృషి చేస్తూ బడుగు బలహీన ప్రజలందరికీ సమన్యాయం చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డుమాజీ కౌన్సిలర్ గుండగాని వెంకన్న గౌడ్, బయ్య లింగయ్య, గంగులు,సయ్యద్ సర్వర్, షేక్ యాకుబ్ పాషా,బొల్లం రవి రామగిరి సత్యనారాయణ,అనంతగిరి రవి, భాషిత్ ఖాన్,రవి కాంగ్రెస్ నాయకులు, మూడో వార్డు ఆఫీసర్ వెంకటనారాయణ,నాలుగో వార్డు ఆఫీసర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న శాంతినికేతన్ స్కూల్ పూర్వ విద్యార్థులు



**మరిపెడ,జూన్04(ప్రజాజ్యోతి):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2004-05 సంవత్సర పదవ తరగతి పూర్వవిద్యార్థులవారి బ్యాచ్ లో వీరాచారి చంద్రు తండా గుండెపోటుతో ఇటీవల మరణించారు మరియు బి రెడ్డి ఉమా ఎల్లంపేట వారి భర్తను కోల్పోవడం జరిగినది వారి కుటుంబాలకు ఇద్దరూ ఆడపిల్లలు కలరు వారి కుటుంబ పరిస్థితులను గమనించి తోటి విద్యార్థులు చెల్లించిపోయి వారికి తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి 20,500 రూపాయలను ఆనాటి గురువులు పాఠశాల యాజమాన్యం వారు రేపాలయాదయ్య మరియు రాచకొండ రామచంద్రయ్యల చేతులమీదుగా అందింపచేశారు పిల్లలకు భవిష్యత్తులో విద్యను అభ్యసించడానికి అయ్యే ఖర్చులను కూడా మా క్లాస్మేట్స్ అందరూ కలిసి తప్పకుండా సహాయం చేస్తామని మీ కుటుంబాలను ఆదుకుంటామని తెలియజేశారు అంతేకాకుండా భవిష్యత్తులో కూడా మీ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని చెప్పారు మీకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన మాకు వెంటనే తెలియచేయాలని కోరారు గురువులు ఆ కుటుంబాలకు మనో ధైర్యాన్ని నింపారు భవిష్యత్తులో పిల్లల ఉన్నతికి పాటుపడాలని కోరారు.శాంతినికేతన్ పాఠశాలలో చదివిన ప్రతి పదవ తరగతి ప్రతి సంవత్సర విద్యార్థులు.ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని మిగతావారు కూడా ఆర్థికంగావెనుకబడి ఇబ్బంది పడుతున్నతోటి విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు ఎనగందుల దిలీప్ కుమార్ శ్రావణ్ శేఖర్ విజయ్ రమేష్ రామోజీ విజయభాస్కర్ ప్రవీణ్ లు పాల్గొన్నారు. ఇంతటి మానవత్వాన్ని ప్రదర్శించిన ఈ బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు అందరిని గురువులు అభినందించారు.

# రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే పీడ కలలు కంటున్నారు

**- మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్- బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం**

**- వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**






**వరంగల్ సిటీ, జూన్ 4 (ప్రజాజ్యోతి):** బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ ఆద్వర్యంలో కార్యక్రమ కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ అధ్యక్షతన జిల్లా, మండల స్థాయి పదాధికారులతో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం అనే అంశంపై నగరంలోని ధర్మారంలో గల పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరైనారు. అనంతరం జిల్లా కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. 11 ఏళ్ల మోదీ పాలనతో సాధించిన విజయాలు, ఘనతలపై ఈ నెల 4 నుంచి 25 వరకు చేపట్టబోయే కార్యక్రమాలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. దేశంలో గత 60 ఏళ్లుగా జరగని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11 ఏళ్లలో చేసి చూపిన ఘన ప్రధాని మోదీదే అని అన్నారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని ఒక 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాఖ్ రద్దు, వక్ఫ్సవరణ చట్టం, అయోధ్య రామ మందిర నిర్మాణం వంటి సాహొసపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయన్నారు. భారత్ ప్రపంచదేశాలలో అగ్రగామిగా పురోభివృద్ధి సాధిస్తోందని అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఈ దేశంలో ప్రధాని మోదీని మించిన బలమైన నాయకత్వం లేనే లేదన్నారు. కులగనన విషయంలో కాంగ్రెస్ మా క్రెడిట్అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఆపరేషన్ సిందూర్ నీ ప్రపంచమే మెచ్చుకుంటుంటే.. కాంగ్రెస్ విమర్శించడం సిగ్గుచేటన్నారు. దేశంలో 11 ఏళ్ల మోదీ పాలనపై కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాస్థాయిలో విస్తృత ప్రచారం జూన్ 6న అన్ని మండలాల్లో ఒకేస్థాయి కార్యశాలు ఉంటాయని జూన్ 9న జిల్లా స్థాయిలో ప్రెస్ మీట్, 10, 11 తేదీలో నియోజకవర్గాలలో ప్రెస్ కాన్ఫరెన్స్, ఆ తర్వాత రోజు జిల్లా స్థాయిలో ప్రొఫెషన్ మీట్స్, మేధావుల సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలన్నారు. గ్రామ, నగరం, పంచాయతి పరిధిలలో రచ్చబండలు నిర్వహించాలన్నారు. జిల్లా, మండల కేంద్రాలు, నియోజకవర్గ స్థాయిలో మోదీ 11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఎగ్జిబిషన్లు నిర్వహించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ యోజనలో వయో వృద్ధుల వివరాలు నమోదు చేయించాలని, జిల్లా, నియెజకవర్గ స్థాయిలలో డిజిటల్ కాంపిటేషన్స్ నిర్వహించాలనీ బిజేపీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సరల్ యాప్లో ఈ ప్రోగ్రామ్స్ అన్నింటిని అప్ లోడ్ చేయాలి, చేయించాలన్నారు. రాష్ట్ర సాధన కోసం 1200 మందికి పైగా యువత, విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేశారు. గల్లి నుండి ఢిల్లీ పార్లమెంట్ వరకు ఆందోళనలు కొనసాగాయి. కెసిఆర్ హామీ ఇచ్చిన బంగారు తెలంగాణ సాధించలేదు. కాని వారు కుటుంబం మాత్రం బంగారమైందని ఏద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం నీతి నిజాయితీతో దేశాన్ని అభివృద్ధి చేస్తుంది. రాష్ట్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడు అని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారీగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకుంది రాహుల్ గాంధీ కుటుంబం.. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీనీ నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చెశారా అని ప్రభాకర్ ప్రశ్నించారు. ఇక కాంగ్రెస్ని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కార్యక్రమం కో- కన్వీనర్లు వడ్డేపల్లి నరసింహులు, ముంద్రాతి వెంకటేశ్వర్లు మరియు జిల్లా పదాధికారులు, జిల్లా వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యక్రమ మండల కన్వీనర్, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టం(ఆర్వో ఆర్ చట్టం)

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష**



**రఘునాథపల్లి, జూన్ 4 ( ప్రజాజ్యోతి):** అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామాన్ని సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరును పరిశాలించారు. వారసత్వం, సాదా బైనామా దరఖాస్తులు ఎక్కువ వచ్చినట్లు తహసీల్దార్ కలెక్టర్ కు తెలిపారు.తహసీల్దార్ మోసిన్ ను దరఖాస్తుల స్వీకరణపై కలెక్టర్ వివరణ కోరగా 59 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ కు వివరించారు. సదస్సు యొక్క విశిష్టత గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు.ఈ సందర్భంగా మోర్తాల మహేందర్ పిర్యాదు మేరకు అతని తల్లి రాధమ్మ ను రప్పించి కుటుంబ వివాదం త్వరగా పరిష్కరించు కోగలిగితే భూ సమస్య కూడా త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలియజేసారు.సాధ్యమైనంత వరకు నమన్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రికార్డులను పరిశీలించారు.హెల్ప్ డెస్క్ ను సందర్శించి దరఖాస్తు లను వేగవంతం చేయాలన్నారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్ రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**-విధేయులకే పార్టీ టికెట్ పాత కొత్త కలుపుకొని పోవాలి**

**- స్టేషన్ గన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**లింగాల గణపురం, జూన్, 4 (ప్రజాజ్యోతి):** మండలంలోని నెల్లుట్ల గ్రామ కేబిఆర్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అతి తక్కువ సమయంలోనే ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది జులై, ఆగస్టులో ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ప్రజలతో మమేకమై ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి ఆటపోట్లు లేకుండా కొత్త పాత తేడా లేకుండా కార్యకర్తలందరూ సమన్వయంతో కలుపుకొని పార్టీ అభివృద్ధికి తోడ్పడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడే అభ్యర్థుల తరఫున అహర్నిశలు కృషిచేసి సహాయ సహకారాలు అందజేస్తూ పార్టీకి విధేయత చూపాలని ఎలాంటి అవనీతి ఆరోపణలు లేని నాయకులను ఎన్నుకొని ఎన్నికలలో సూచించాలని పార్టీకి మచ్చ తెచ్చే విధంగా ఎ కార్యకర్త నడవడిక ఉండరాదని ప్రజలతో మమేకమై ఉండే నాయకులకే అధిష్టానం గుర్తించి బి ఫాం కేటాయించడం జరుగుతుందని వ్యక్తుల కోసం వ్యవస్థను నీరు కార్చే ఆలోచన మానుకోవాలని విధేయులకే అవకాశం అని అన్నారు. కార్యక్రమంలో లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగాం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ , లింగాల గణపురం మండల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దేవస్థాన చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**బయ్యారం,,జూన్ 4. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఇవ్వడం జరుగుతుందని,ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని హాయిగా ఉండండి అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాలులో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను తీసుకొని ఇండ్ల నిర్మాణాలను సత్వరమే చేపట్టి,నాలుగు విడతలుగా బిల్లులు పొందవచ్చని తెలిపారు. లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీ పరిధిలో,గతంలో పైలట్ ప్రాజెక్టు కింద నామల పాడు గ్రామానికి 27 మందికి కలుపుకొని మొత్తం 400 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఇందిరమ్మ ఇళ్ళను ముందుండి నిర్మించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి,తహశీల్దార్ నాగరాజు,మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి,ఇతర అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**-అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ)వీర బ్రహ్మ చారి.**

**బయ్యారం,జూన్ 4. ప్రజా జ్యోతి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వీర బ్రహ్మ చారి అన్నారు.బయ్యారం మండలంలో గౌరారంలో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మ చారి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు రైతులతో మాట్లాడారు.రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.అనంతరం రైతుల నుండి వినతులు స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్ సిహెచ్. నాగరాజు తెలిపారు.అదేవిధంగా కొమ్మవరం-22,గౌరారం-



2,దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్,ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-ఎస్సీల స్మశానవాటిక కబ్జా చేసిన వైనం!-జాతీయ రహదారిపై దళితుల ధర్నా, నిలిచిపోయిన వాహనాలు**





**ఆత్మకూరు, జూన్ 04 (ప్రజాజ్యోతి):** మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో భూకబ్జాకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామంలోని దళితులు జాతీయ రహదారిపై ధర్నా చేశారు. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. కొంత మంది అగ్రకులస్తులు భూకబ్జాదారులుగా అవతారమెత్తి రెచ్చిపోయారని వారు పేర్కొన్నారు. ఏకంగా ఎస్సీల స్మశాన వాటికనే కబ్జా చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. సర్వే నెంబర్ 931లో దాదాపు రెండు ఎకరాల భూమిలో ఆది నుంచి గ్రామంలోని మాదిగ కులస్తులు స్మశాన వాటికగా ఏర్పాటు చేసుకొని సమాధులు నిర్మించారు. ఈ భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన పోగుల మహేందర్ రెడ్డి, పోగుల బ్రహ్మయ్య, పోగుల కైలాసం, పోగుల సురేందర్ అను వ్యక్తులు మంగళవారం గుర్తుతెలియని రెండు జెసిబిలను తీసుకువచ్చి సమాధులను తొలగించి స్మశానవాటికలోకి అక్రమంగా ప్రవేశించి భూమిని చదును చేశారు. దీనిపై పోలీసు అధికారులకు,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ.. కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేసి కబ్జాదాలపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు బాగాజీ రజనీకాంత్, జినుక అశోక్,మాదాసి ప్రభాకర్, మాదాసి ఎర్ర సూరయ్య, మాదాసి కృష్ణ, మాదాసి సాంబయ్య, మాదాసి సుధాకర్, సంగి యాకయ్య, గిన్నారపు భాస్కర్, మాదాసిరాజు, మాదాసి మల్లయ్య, మాదాసి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రామవరం లో అంగన్వాడి బడిబాట



**జనగామ (కొడకండ్ల) :జూన్ 04 (ప్రజాజ్యోతి):** మండలంలోని రామవరం గ్రామంలోని 04 వ అంగన్వాడి కేంద్రం అంగన్వాడి టీచర్ బాల్నె రేణుకాదేవి ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను తల్లిదండ్రులకు పిల్లలకు వివరించారు. ప్రీస్కూల్ విద్యలో ఇంగ్లీష్ బోధన విద్యతోపాటు, మంచి ఆహారం అందించటం, పిల్లల నైపుణ్యతను పెంచడం, ఎదుగుదలపై పెరుగుదలపై పర్యవేక్షణ చేయడం తో పాటు అనేక సేవలు అంగన్వాడీ విద్యలో అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు, పిల్లలకు వివరించారు.

## అక్రమంగా, గోవులను తరలిస్తున్న బోలెరో వాహనం పట్టివేత.

**-ఎస్ ఐ తిరుపతి.**

**బయ్యారం,, జూన్ 4. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో పోలీసుల వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళుతున్న మహేంద్ర బోలెరో టీఎస్ 28 టీఏ 4517 వాహనంలో గోవులను అక్రమంగా తరలిస్తూ ఉండటంతో బుధవారం రామాలయం వద్ద ఎస్ఐ తిరుపతి తమ



సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. గోవులను ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు.దీనిపై విచారణ చేయనున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## యువ నాయకునికి పలువురు అభినందనలు



**శాయంపేట జూన్ 4 ప్రజా జ్యోతి :** మండలంలోని సాధనపల్లి గ్రామంలో ముదిరాజులు తమ ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు.ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిట్టపల్లి సతీష్ యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచి, దేవాలయంలో ప్రతిష్టించే పెద్దమ్మతల్లి, పోతరాజుల విగ్రహాల కోసం లక్ష రూపాయలు అందజేశారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిందం రవి, గ్రామస్తుల ఆధ్వర్యంలో సతీష్ విగ్రహాలను కొనుగోలు చేసి, గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈనెల 6న విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. తన వయసుకు మించి గ్రామం కోసం పాటు పడుతున్న సతీష్ ను పలువురు హృదయపూర్వకంగా అభినందించి, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, కుటుంబానికి కొండంత ధీమా

**-వరంగల్ డివిజనల్ మేనేజర్ బండి వినయ్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 4 ప్రజా జ్యోతి :** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం వల్ల కుటుంబానికి కొండంత ధీమ ఉంటుందని డివిజనల్ మేనేజర్ బండి వినయ్ అన్నారు. బుధవారం ములుగు జిల్లా నల్లగుంట గ్రామానికి చెందిన పెట్టెం తిరుపతి మూడు నెలల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 16,352 రూపాయల పాలసీ కట్టాడు, ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు మృతుడి భార్య నామిని అయినా పెట్టెం పద్మ కి 3 లక్షల 5000 వేల రూపాయల చెక్కును మేనేజర్ కోసాని ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలను కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబానికి ఇన్సూరెన్స్ భరోసాను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటర్ భూక్యా సురేష్ ,



కుందారపు మధుకర్, పాలాది మహేశ్వరి, డివో లు జరుపుల రాజు, అన్నం నారాయణ, బయ్య కుమార్, పోరిక రజిత, బెల్లం కవిత, ఆమంచి ఉమాదేవి, ఆలోతు కిషన్,అజ్మీర్ అశోక్, మానుపల్లి దేవేందర్, కొక్కుల రాజేందర్, కొడిమాల రాజేందర్, సేల్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే**

**ఆత్మకూరు, జూన్ 04 (ప్రజాజ్యోతి)::** సోలార్ ప్లాంట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఆత్మకూరు మండల కేంద్రం లోని క్రీడా ప్రాంగణం సమీపంలో సర్వేనెంబర్ 997 లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు గురించి అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు వల్ల ఆత్మకూరు మండల కేంద్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందుకు గ్రామ ప్రజలు రైతులు సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట పరిశీలించిన సమయంలో తాహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడివో శ్రీనివాస్



రెడ్డి, ఎలక్ట్రిసిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# జేడి(జగదీశ కుసుమ) చిరకాల వాంఛ మల్లంపల్లి మండలం ఏర్పాటు

**మంత్రి సీతక్కను కలిసిన కుసుమ జగదీశ్ సతీమణి రమాదేవి**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలో నూతన మల్లంపల్లి మండలానికి మాజీ జడ్పీ చైర్మన్ దివంగత నేత కుసుమ జగదీశ్ కృషి గుర్తింపుగా జేడీ మల్లంపల్లి మండలంగా ఏర్పాటు చేసిన పంచాయతీ రాజ్ ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కను కుసుమ జగదీశ్ సతీమణి కుసుమ రమాదేవి బుధవారం కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఘనంగా శాలువాతో మంత్రి సీతక్కను సన్మానించారు.దివంగత కుసుమ జగదీష్ తల్లిదండ్రులు ఆది నారాయణ సులోచనలను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా దివంగత నేత కుసుమ జగదీశ్ సతీమణి రమాదేవి మాట్లాడుతూ.మాజీ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని చెప్పే వారని అన్నారు.మల్లంపల్లి మండలం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారని, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ మనమధ్యలో లేకపోయినా మంత్రి సీతక్క వారి సేవలను గుర్తించి జేడీ మల్లంపల్లి అని నామకరణం చేయడం సీతక్క గొప్ప మనసుకు నిదర్శనమని, అందుకు చాలా సంతోషిస్తున్నానని,మంత్రి సీతక్కకు మా కుటుంబం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల కొరకు ఆలోచన చేసే నేత మంత్రి సీతక్క అని మరొక్కమారు ఈ నిర్ణయం ద్వారా అర్థం అవుతుందని అన్నారు.జేడి మల్లంపల్లి మండల ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. నూతన మల్లంపల్లి మండలం అభివృద్ధిపథంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుసుమ జగదీశ్ కుమారుడు కుసుమ వెంకట సత్యదేవ్, కుమార్తె కుసుమ హరిచందన, కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చెన్నారావుపేట జూన్ 4(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ విద్యాకమిటీ చైర్మన్ వేములపెల్లి కుమారస్వామి,వేములపెల్లి శివకృష్ణ,ముదిగొండ రాజు లు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలకు ప్రజా పాలనకు ఆకర్షతులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి,పండుగ రాజు,చేలాగోల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**1998-99,10వ,తరగతి బ్యాచ్ విద్యార్థులు.**

**గూడూరు,జూన్ 04,ప్రజాజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామానికి



చెందిన మడిపెద్ది మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారితోటి క్లాస్మెంట్ మిత్రులు 1998&99బ్యాచ్ కు చెందిన 10వ,తరగతి మిత్రులందరు కలసి తోటి మిత్రుని కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి చలించిన తనతో పాటు చదువుకున్న పదవతరగతి విద్యార్థులు అందరు కలిసి వారి కుటుంబానికి మేము ఉన్నామంటూ స్పందించి బుధవారం వారి ఇంటికి వెళ్లి 73,000 రూపాయలు ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈసందర్భంగా మధు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు పేరాల రాము,బుడిగే సతీష్, మందుల శ్రావణ్,దుడేనరేష్,ముంజాల,అబ్బుమహేందర్ రెడ్డి,పూర్ణచందర్,ఐనవోలు శ్రీధర్,సమ్మెట స్వామి,ఓసా రమేష్,బత్తుల శ్రీనివాస్, మొల్కపురి సతీష్,చీర వీరన్న, షైక్ బురాన్,పసునూరి సంపత్,మిగతా మిత్రులు పాల్గొన్నారు.

# హొంగార్డు కుటుంబాన్ని పరామర్శించిన

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 04:** గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో మామిడాల శంకర్ (హోంగార్డు) అనారోగ్యంతో మరణించగా 11 వ రోజు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన భూపాలపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గౌరవ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేస్తానని చనిపోయిన శంకర్ కుటుంబానికి మనోధైర్యం కల్పించిన భూపాలపల్లి శాసనసభ్యులు వారి వెంట మాజీ సర్పంచ్ ఒద్దల విజయ అశోక్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ మెలుగూరి రాజు,బిసి సెల్ అధ్యక్షులు మేడిపల్లి రాజు గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు వీరమల్ల సంపత్ రెడ్డి మామిడాల విజయ్ కూచన రఘు గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల కుటుంబాలలో వెలుగులు

**- కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది - మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**





**వరంగల్ సిటీ, జూన్4(ప్రజాజ్యోతి):** నగరంలోని కరీమాబాద్ గౌడ సంఘం సభ్యులు ఉర్సు ప్రాంతంలోని లష్మీ కన్వెన్షన్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుని శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో కులవృత్తులకు పెద్దపీట వేశారని, కులవృత్తులను ప్రోత్సహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. గీత కార్మికులు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటివి ఇకముందు జరగకుండా ఉండటం కోసం ప్రభుత్వం వెనకబడిన తరగతుల శాఖ తరపున గీత కార్మికులకు శిక్షణ అందించడంతో పాటు ఉచితంగా కాటమయ్య కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. ఈ కాటమయ్య కిట్లు గీత కార్మికులకు ఆత్మస్థైర్యం ఇస్తాయన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడుతాయని తెలిపారు. గీత వృత్తిలో చెట్లపై నుండి పడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం పొందారని, అలాంటి సంఘటనలు ఇకముందు పురావృతం కాకుండా ఉండటం కోసం ఎక్సైజ్ శాఖ గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి కాటమయ్య కిట్లను పంపిణీ చేశారని కొండా మురళి తెలిపారు. గీత కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**- బొల్లికుంటలో రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు**



**వరంగల్ సిటీ, జూన్4(ప్రజాజ్యోతి):** ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలోని రైతు వేదికలో బుధవారం ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్, వరంగల్ వ్యవసాయ కళాశాల, డా. ఉమారెడ్డి, ఏడీ డా. ఎ వెంకట్ రెడ్డిలు వ్యవసాయ శాఖ సమన్వయంతో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా ఎమ్. యూది, విస్తరణ సంచాలకులు హాజరై మాట్లాడుతూ రైతులు తమ భూమిలో మట్టి పరీక్ష చేయించుకొని దానికి తగ్గట్టుగా రసాయన ఎరువులను వాడుకోవాలని సూచించారు.పురుగు మందులను సిఫారసు మేరకే వాడాలని, నీటిని వృధా చేయకుండా పంటకు అవసరమైనప్పుడే నీరు అందించాలని తెలిపారు. కలుపు యాజమాన్యం సరైన సమయంలో చే,రైతులు విత్తనాలను కొనుగోలు చేసిన తరువాత రసీదులను జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు. అంతే కాకుండా పంట వైవిధ్యం దాని ఉపయోగాల గురించి వివరించారు. పప్పు దినుసులను ప్రభుత్వం చాలా వరకు దిగుమతులు చేసుకుంటుంది. కాబట్టి మనమే ఈ పంటల యొక్క విస్తీర్ణం పెంచుకోవాలని తద్వారా పంట మార్పిడి కూడా జరిగి భూమి సారవంతం అవుతుందని తెలిపారు. డా.ఆర్. ఉమారెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా వినియోగం తగ్గించుకోవాలని, పంటకు తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు వెయ్యాలని, రసాయన మందులను అవసరం మేరకే వినియోగించాలని అన్నారు. డా. ఎ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నీటి వనరులను కాపాడుకోవాలని, చెట్లను బాగా పెంచాలని, లేదంటే రాబోయే కాలంలో జరిగే విపత్తుల గురించి వివరించడం జరిగింది. వ్యవసాయ పరిశోధన స్థానంలో లభించే వరి, కంది పంటల రకాలను కూడా రైతులకు ఈ కార్యక్రమంలో తెలపడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఎన్ రవిందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ పథకాల గురించి, జిలుగ విత్తనాల లభ్యత, నేరుగా వరిని వెదజల్లే పద్ధతి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డి. అశ్విని, కె మానస, వ్యవసాయ కళాశాల విద్యార్థులు నందిని, నేహ, అంజలి, మేహరునినా, మండల విస్తరణ అధికారి ఎన్. సత్య ప్రకాష్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, వైస్ చైర్మన్ సోల్తి భూమాత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా వేద పాఠశాల

**రూ. 1.3 కోట్ల వ్యయంతో వేద పాఠశాల నిర్మాణం**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 04, ప్రజాజ్యోతి** వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా వేద పాఠశాలను రూ. 1.3 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.బుధవారం భద్రకాళి దేవస్థానం సమీపంలో రూ. 1.3 కోట్ల వ్యయంతో శ్రీ భద్రకాళి సమావేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ల తో కలిసి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభిచారు. అదేవిధంగా భద్రకాళి ఆలయం ముందు రాజగోపుర నిర్మాణ పనుల శిలాఫలకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇతర వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వేద పాఠశాల భవన నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి అసిస్టెంట్ కమిషనర్ శేషు భారతి , కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, ట్రస్టీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 04, ప్రజా జ్యోతి** భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసిన ఓరుగల్లు నేతలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 04, ప్రజా జ్యోతి** మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు భరత్ కుమార్ రెడ్డి కలిశారు. హైదరాబాద్ నానక్ రామ్ గూడ లోని హరీష్ రావు ఇంటి వద్ద బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల బొకే ఇచ్చి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి మండల కమిటీ ఎన్నిక

**శాయంపేట జూన్ 4 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో బిజెపి మండల కమిటీని ఎన్ని కున్నట్లు మండలం అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా పోల్ మహేందర్, రేణుకుంట్ల చిరంజీవి, కోమటి రాజశేఖర్, లావుడియా జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శులుగా మామిడి విజయ్, భూతం తిరుపతి, కార్యదర్శులుగా మేకల సుమన్, కొంగర భారతి, వంగరి శివశంకర్, జున్నుతుల జీవన్ రెడ్డి, కోశాధికారిగా కుక్కల మహేష్ ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ యొక్క భావజాలాన్ని మండలంలో విస్తరింప చేస్తారని రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా పనిచేస్తున్న సోషల్ మీడియా





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 04, ప్రజాజ్యోతి**
తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ ప్రచారానికి, పార్టీ కార్యాచరణను సామాజిక మాధ్యమాల్లో సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో పని చేస్తున్న సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు రాష్ట్ర సోషల్ మీడియా విభాగం, టి జి టి ఎస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సతీష్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ , ఐడెంటిటీ కార్డులు ప్రత్యేక డైరీలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మార్గదర్శనంలో, వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జ్ మొహమ్మద్ నేహాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ముఖ్యఅతిథులుగా పిసిసి సభ్యులు బట్టి శ్రీనివాస్, ఈ.వి. శ్రీనివాస్ రావు హాజరై, కోఆర్డినేటర్లకు ఇన్సూరెన్స్ పత్రాలు, గుర్తింపు కార్డులు, డైరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి శ్రీ బైరబోయిన రమేష్ యాదవ్, పశ్చిమ సోషల్ మీడియా పలు డివిజన్ ల ఇంచార్జ్ లు బారాబోయిన రమేష్, రోషన్ గైక్వాడ్, సాయికృష్ణ, సురేందర్, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కొరకే భూభారతి చట్టం

### రెవెన్యూ సదస్సును పరిశీలించిన ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ



**పరకాల జూన్ 4 (ప్రజా జ్యోతి) :** పరకాల మండలం వెంకటాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం భూభారతి రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో భూ సమస్యలు ఉన్న రైతులు 140 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అట్టి దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తహసిల్దార్ విజయలక్ష్మి తెలియజేశారు. వెంకటాపురం గ్రామంలో చేపడుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కె నారాయణ తనిఖీ చేశారు. భూ సమస్యలపై రైతులు అందజేస్తున్న దరఖాస్తులను. అధికారులు వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ గురువారం పరకాల మండలం నాగారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని నాగారం గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్యలు ఏవి ఉన్న దరఖాస్తులు చేసుకోవాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి మరియు మండల సర్వేయర్ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

### ప్రమాదవశాత్తు బావిలో పడి

## యువకుడు మృతి



**ఎల్కతుర్తి జూన్ 4 ( ప్రజా జ్యోతి)**
ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జగన్నాధపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు, అదే గ్రామానికి చెందిన ఇల్లందుల సుధాకర్ 36 సంవత్సరాలు, గడ్డి కోసం అని వెళ్లి మంగళవారం సాయంత్రం కనబడకుండా పోయాడు. బుధవారం ఉదయం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు వివరాలు తెలుపగా, వ్యవసాయ బావి వద్ద అతని చెప్పులు కనిపించాయి. దాంతో బావిలో చూడగా అతని మృతదేహం కనిపించింది. భార్య ఇల్లందుల భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు , చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలకు హాజరైన ప్రణవ్ బాబు



**వీణవంక జూన్ 4:(ప్రజాజ్యోతి):**వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎల్లమ్మ తల్లి పట్నాలకు హాజరై,ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు.గౌడ కులస్తులు మహిళలు ప్రణవ్ బాబును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో,పాడి పంటలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల డిలిమిటేషన్‌పై అనేక డౌట్స్ !

**ఇంటి నంబర్లు , హద్దుల పై స్పష్టత ఇవ్వాలి...**

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 04 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోడివిజన్ల డిలిమిటేషన్ పై అనేక డౌట్స్ ఉన్నాయని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూకరీంనగర్ నగరపాలక సంస్థ లో లోగోడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగావిభజిస్తూ రూపొందించిన ముసాయిదా పై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఇంటి నెంబర్లు , హద్దుల విషయంలో ప్రస్తుతం రూపొందించిన ముసాదాలో ఇంటి నంబర్లు , హద్దులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉందన్నారు. అందుకే మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితా పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డివిజన్ల విభజన మొదలుకొని, కొన్ని డివిజన్లో అత్యల్పంగా , మరికొన్ని డివిజన్లో అధికంగా ఓటర్లను ఎందుకు చూపెట్టారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు . డివిజన్లో విభజన , ఓటర్ల సంఖ్య పై శాస్త్రీయంగా జరిగిందా అనే విషయంపై ప్రజలందరికీ అనుమానాలు ఉన్నాయని , దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలందరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షల వెల్లువ



**కరీంనగర్ బ్యూరో, జూన్ 04, (ప్రజాజ్యోతి):**
సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు సంఘాల ప్రతినిధులు సుడా స్టాఫ్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ ప్రతినిధులు అంతడుపుల శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, మూల మహేందర్ రెడ్డి, కట్ల సంతోష్ తదితరులు కాంగ్రెస్ నాయకులు సుడా స్టాఫ్ వేడుకలు జరిపారు.